# ఐ ఎన్ సి ఇ కోపరేటివ్ సొసైటి సర్క్యులర్ నెం. 12/2025-26

# మహాజనసభను జయప్రదం చేసిన ప్రతినిధులకు ధన్యవాదాలు!!
# 1 ఏప్రిల్ 2026 నుండి పెంచిన రుణాలు మంజూరు!!
# 1 ఏప్రిల్ 2026 నుండి డి బి ఎఫ్ సహాయం రూ. 5.50 లక్షలకు పెంపు!!!

**-ఐఎన్‌సిఇ కోపరేటివ్ సొసైటి**

గౌరవ సభ్యులారా!

తేది 24-03-2026 (మంగళవారం) జరిగిన ప్రతినిధుల మహాజనసభలో ప్రవేశపెట్టిన అన్ని ఎజెండాలను ఏకగ్రీవంగా ఆమోదించి, మహాజనసభను జయప్రదం చేసిన ప్రతినిధులకు ధన్యవాదాలు. మహాజనసభ జరుపుటకు కళామేఘా కమ్యూనిటీ హాల్ ను కేటాయించిన యాజమాన్యానికి పాలకవర్గం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. సభ్యులు, ప్రతినిధులు లేవనెత్తిన అంశాలు, సలహాలు సూచనలను సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాము.

స్కూల్ ఆర్ డి పరిమితి పెంచాలని కోరారు. స్కూల్ ఆర్ డి చెల్లింపు సుమారు రూ. 4.86 కోట్లు అందరికీ చెల్లించవలసి ఉంటుంది. అదే నెలలో స్కూల్ ఆర్ డి, ఎఫ్ డి పేమెంట్లు మరియు సభ్యులకు రుణాలు మంజూరు చేయవలసి ఉంది. ఆ నెలలో నిధులు సమీకరణ కష్ట సాధ్యమవుతుంది. సొసైటి ఈ పథకంలో 10 నెలలు (ఏప్రిల్ నుండి జనవరి) రికవరి చేసి 8 శాతం వడ్డీతో కలిపి చెల్లిస్తుంది. స్కూల్ ఆర్ డి తో పాటు సభ్యులు వారి అవసరాన్ని బట్టి ఏ నెలలోనైనా రూ. 500 ల నుండి గరిష్టంగా రూ. 20,000 లు వరకు 13 నెలలు రికవరీ చేసుకొనే సదుపాయం గల జనరల్ ఆర్ డి పథకంను కూడా ఉపయోగపెట్టుకోవాలని తెలియజేశాము. ఈ ఆర్ డి 8 శాతం వడ్డీ రేటుతో కలిపి చెల్లించడం జరుగుతుంది. సభ్యులకిచ్చే క్యాలెండర్ కంటే ఆఫీస్ క్యాలెండర్ రేటు ఎక్కువ ఉంటుంది కనుక దాని రేటుని తగ్గించి వాటికి బదులుగా నాణ్యత గల ఐ డి కార్డు కవర్ ఇవ్వాలని లెటరు ద్వారా కోరారు. మన పిల్లలను చదువులో ప్రోత్సహించే దానిలో భాగంగా సొసైటి విద్యా ప్రోత్సాహకాలను అమలు చేస్తున్నది. ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథితో విద్యా ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు పొందిన పిల్లల క్లాసుల వారీ గ్రూపు ఫోటోలను, అలాగే సొసైటీ చేస్తున్న వివిధ కార్యక్రమాల ఫోటోలను చిన్న క్యాలెండర్ లో ముద్రించి సభ్యులకు అందిస్తున్నాము. పెద్ద క్యాలెండర్ ను మన సభ్యులు పని చేసే కమాండ్, యూనిట్లు, డిపార్టుమెంటులలోని అధికారులు మరియు కంట్రోల్ సెల్, అమెనిటీ బ్లాక్ వంటి ప్రత్యేకమైన ప్రదేశాలలో ఉపయోగించుటకు ఇస్తున్నాము. ఈ రెండు క్యాలెండర్లు మన సొసైటి పథకాల సమాచారం, సెలవు వివరాలతో ప్రతిష్టాత్మకమైన గుర్తింపు కలిగి ఉన్నాయి. ఎప్పటికప్పుడు పాలకవర్గం వాటి వినియోగంను ప్రత్యేకంగా పరిశీలించి క్యాలెండర్ ల సంఖ్యను కుదించి ఇచ్చిన వివరాలను నివేదికలో సభ్యులు గమనించగలరు. సభ్యులు సూచనలు అనుగుణంగా ఐ డి కార్డు కవర్ మోడల్ మార్చాలని ఇప్పటికే పాలకవర్గం భావించింది. తగిన అవసరమైన మార్పులు, నాణ్యతా ప్రమాణాలు పాటించి తయారు చేసి మనకు అవసరమైన స్థాయిలో సరఫరా చేయు తగు విక్రేతలు గురించి చూస్తున్నాము. త్వరలోనే వాటిని ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాము. సభ్యులు వీటిని గమనించాలని కోరుతున్నాము. రుణ బకాయిలను ష్యూరిటీల నుండి కాకుండా రుణదారుని నుండి పూర్తిగా వసూలు చేయాలని కోరారు. సొసైటీలు, బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలంటే ష్యూరిటీలు తప్పనిసరిగా ఉండాలి. చట్ట ప్రకారం తన రుణాన్ని చెల్లించని పక్షంలో ష్యూరిటీలను బాధ్యులుగా పరిగణిస్తారు. హౌసింగ్ లోన్లు మంజూరు చేయు సొసైటీలు వాటి చట్టం, నిబంధనావళిని అనుసరించి అమలు చేయడం జరుగుతుంది. సభ్యుని వేతనాలు ఆధారంగా పరిమిత రుణాలు, పరిమిత కాల వ్యవధి కలిగి ఉంటాయని అడిగిన వారికి తెలిపాము.

కొంత మంది ప్రతినిధులు విద్యా ప్రోత్సాహకాలు పెంచాలని, సి ఏ , సి ఎం ఏ లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మరి కొందరు గతంలో మాదిరిగా డ్రై ఫ్రూట్ హనీ స్వీట్ ఇస్తే బాగుంటుందని, ప్రతినిధులకు ప్రోత్సాహంగా రెండు సంవత్సరాలకొకసారి బహుమతులు ఇవ్వాలని, ప్రతినిధుల హాజరు, పని ఆధారంగా స్టడీ టూర్ అవకాశం కల్పించాలని సూచించారు. అలాగే ట్రాన్స్ఫర్ అవుతూ రుణం తీసుకున్న వారు ఖచ్చితంగా సగం రుణాన్ని చెల్లించి వెళ్ళేలా చూడాలని, యథావిధిగా కఠిన నిబంధనలు పాటించాలని, దీని వల్ల సొసైటీకు, ష్యూరిటీలకు కొంత వరకు భారం ఇబ్బందులు తగ్గుతాయని కోరారు. ప్రతినిధులు, సభ్యులు పంపించిన సలహాలు సూచనలు పాలకవర్గం పరిగణనలోకి తీసుకుని పరిశీలించి తగిన నిర్ణయాలు చేస్తుందని తెలియజేయడం జరిగింది. మహాజనసభకు ప్రతినిధుల హాజరు ఇంకా మెరుగు పడవలసి ఉంది. ప్రతినిధుల హాజరుకు సంబంధించిన ఎజెండా, చర్చలు, ఆమోదం అనుగుణంగా పాలకవర్గం తీసుకున్న నిర్ణయాన్ని త్వరలోనే అందరికీ తెలియజేస్తాము.

**రుణాలు పరిమితి పెంపు:** తేది 1 ఏప్రిల్ 2026 నుండి పెంచిన రుణాలు అమలుకు మహాజనసభ ఆమోదం తెలిపింది. పెంచిన రుణాలు వాటి పూర్తి వివరాలను మహాజనసభ నివేదిక చివరి పేజీలో ఇచ్చాము. అప్పటికి 10 రికవరీలు పూర్తయిన వారికి మాత్రమే రుణాలు మంజూరు చేయబడతాయి. 10 కంటే తక్కువ రికవరీలు అయిన వారికి నిధుల లభ్యతను బట్టి పాలకవర్గం తగు నిర్ణయం చేసి సభ్యులకు తెలియజేస్తుంది. కావున సభ్యులందరూ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**మరణ సహాయ నిధి (డి బి ఎఫ్):** ఈ పథకం ప్రారంభించి తేది 1-4-2026 నాటికి 4 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. సభ్యులు ప్రతి నెల 150 రూపాయలు పథకానికి చెల్లిస్తున్నారు. దీని ద్వారా మరణించిన సభ్యుని కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాము. ఈ పథకం పరిశీలన నిమిత్తం ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని పాలకవర్గం నియమించింది. కమిటీ సూచనలు ప్రకారం ప్రస్తుతం సభ్యులు చెల్లిస్తున్న రూ. 150/- ల రుసుమును పెంచకుండానే, మరణ సహాయాన్ని రూ. 5,50,000/-లకు పెంచి ఇచ్చుటకు పాలకవర్గం నిర్ణయించింది. తేది. 24-3-2026న జరిగిన మహాజనసభ తమ ఆమోదం తెలియజేసింది. పెంచిన మరణ సహాయం తేది 1-4-2026 నుండి అమలులోకి వస్తుంది.

**సొసైటి పురోభివృద్ధి కొరకు అవసరమగు సలహాలు సూచనలు చేస్తూ సభ్యులు తమ సహకారాన్ని అందించాలని మనవి చేస్తున్నాము. సొసైటి మీది, నాది, మనది కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉంది.**

**పాలకవర్గం తరపున**

**అభినందనలతో...**

**యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి**
**ఐ ఎన్ సి ఇ కోపరేటివ్ సొసైటి**

విశాఖపట్నం
తేది: 31-03-2026

# INCE Cooperative Society Circular No. 12/2025–26

## Thanks to the Delegates Who Made The General Body Meeting a Success!!
## The Enhanced Loans Will Be Granted from 1st April 2026!!
## DBF Assistance Enhanced to Rs. 5.50 Lakhs from 1st April 2026!!!

**- INCE Cooperative Society**

**Dear Hon'ble Members,**

We extend our sincere thanks to all the representatives who attended the Representative General Body Meeting held on 24-03-2026 (Tuesday) and unanimously approved all the agenda points, thereby making the meeting a success. We express our heartfelt thanks to the management for allocating the Kalamegha Community Hall for conducting the General Body meeting. We bring to the notice of the members the raised issues, suggestions and views made by the members and representatives.

It was requested to increase the limit of the School RD scheme. The School RD scheme payments are approximately Rs. 4.86 crores to all at once. School RD payments, FD payments and loans to members have to be made in the same month. Funding is difficult to obtain in that month. In this scheme, recovery is carried out over 10 months (April to January) with payments made at 8% interest. Members are also informed that they may utilise the General RD scheme, which allows monthly contributions starting from Rs. 500 to Rs. 20,000 with a recovery period of 13 months. This RD scheme also offers an 8% interest rate for members. It was suggested to reduce the cost of office calendars, which are higher than the calendars provided to members and instead provide quality ID card Covers. As part of encouraging children in education, the Society has been implementing an educational scholarship program. Group photographs of award-winning students, along with Society activities, are printed in small calendars and distributed to members every year. Office calendars are provided to members working in their command offices, units, department officers, control cells and amenity blocks. Both calendars include Society scheme information and holiday details giving them a prestigious identity. The Board of Management is reviewing their usage and the reduction figures have been furnished in the General Body report. The Board of management has already initiated steps to improve the ID card cover model. Suitable vendors are being identified to maintain quality standards with the required quantity and efforts are being made to issue them soon. It was also suggested that loan dues should be recovered only from borrowers, not sureties. However, as per rules, sureties are mandatory for sanctioning loans in cooperative societies and banks. If a borrower defaults, sureties are legally responsible. Housing loans are sanctioned strictly in accordance with applicable rules and regulations. Loan limits and repayment periods are based on the member's wages.

Some members suggested increasing educational scholarships and including CA and CMA courses. It was also proposed to provide Dry fruit honey sweet as previously provided, to give gifts to representatives once every two years and to conduct study tours for delegates based on General Body attendance and performance. Furthermore, it was recommended that members transferred should repay at least 50% of their loan before leaving and to continue strict rules to lessen the burden on the Society and sureties. The Board of Management will review all these suggestions and take appropriate action. The attendance of representatives at the General Body Meeting needs further improvement. The Board of Management Decision concerning delegates' attendance, based on agenda discussions and approvals, will be communicated shortly.

**Loan Limit Enhancement:** With effect from 01-04-2026, the General Body has approved the implementation of enhanced loan limits. The enhanced loan table is given on the last page of the General Body report. Loans will be sanctioned only to members who have completed 10 recoveries. For members who have completed less than 10 recoveries, the Board of Management will take an appropriate decision based on the availability of funds in society and inform the members accordingly. All members are requested to take note of the above and extend their cooperation.

**Death Benefit Fund (DBF):** This scheme completes 4 years on 01-04-2026. Members are contributing Rs. 150 per month towards this scheme. Presently, financial assistance of Rs. 5,00,000 is being provided to the family members of a deceased member. For reviewing the scheme, the Board of Management appointed a three-member committee. Based on the committee's recommendations, it has been decided to increase the Death Benefit Fund assistance amount to Rs. 5,50,000 without increasing the existing monthly contribution of Rs. 150. The General Body Meeting held on 24-03-2026 has approved this proposal. The Enhanced Death Benefit Fund assistance will come into effect from 01-04-2026.

**Members are requested to extend their valuable suggestions and support for the development of the Society. This Society belongs to you, to me and to all of us responsibility to protect and strengthen the Society lies with all of us. It is the collective responsibility of all members to protect and preserve it.**

**With Regards**

**On behalf of the Board of Management,**
**Y A Rajesh, Secretary**
**INCE Cooperative Society**

Visakhapatnam
Date: 31-03-2026